సాక్షి శ్రీకాకుళం

మంగళవారం ; 15 ; ఆగస్టు ; 2023

I



స్వాతంత్ర్య వేడుకకు సిద్ధం

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధమైంది. 269 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించనున్నారు.

- IIలో



ఉత్తమ సచివాలయాలివే..

కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండలం లఖం దిడ్డి -1 (గంగరాం), సోంపేట మండలంలోని సోంపేట-1 సచివాలయాలు ఉత్తమ సచివాలయాలుగా ఎంపికయ్యాయి. ఆ మేరకు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఉత్తర్వులు జారీ చేశారు.

'వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో గల వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని జిల్లా రెవెన్యూ అధికారి పి.మురళీకృష్ణకి జిల్లా వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ మహమ్మద్ సిరాజుద్దీన్ విజ్ఞప్తి చేశారు. డీఆర్ఓను తన చాంబర్‌లో సోమవారం ఉదయం మత పెద్దలు ఎంఏ బేగ్, షేక్ ఆమన్, సర్ఫరాజ్ ఆలం, సయ్యద్ రఫీద్‌లతో కలిసి ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన డీఆర్వో ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

న్యూస్‌రీల్

స్పందనకు 190 వినతులు



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీలను స్వీకరించి దరఖాస్తుదారులతో మాట్లాడారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వారం మొత్తం 190 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, ఇన్‌చార్జి డీఆర్ఓ మురళీకృష్ణ, ప్రత్యేక ఉప కలెక్టర్ జయదేవి, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డీఎస్ఓ వెంకటరమణ, డీఎంహెచ్ఓ బి.మీనాక్షి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ స్పందనకు 38 అర్జీలు



మహిళల సమస్య వింటున్న ఎస్పీ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : పోలీసు స్పందనలో వచ్చే ఫిర్యాదుల విషయంలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ జీఆర్ రాధిక అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 38 అర్జీలు అందాయి. ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు టి.పి.విఠలేశ్వర్రావు, జె.తిప్పేస్వామిలు ఫిర్యాదులు స్వీకరించారు.

అప్రెంటిస్ మేళాలో 57 మంది ఎంపిక

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో రెండేళ్ల ఐటీఐ ట్రేడులు పూర్తిచేసిన విద్యార్థులకు సోమవారం అప్రెంటిస్ మేళా నిర్వహించారు. అరబిందో, జయభేరి, నాగార్జున అగ్రికెం, మాస్టర్ ఎలక్ట్రానిక్స్, స్మార్ట్‌కెం టెక్నాలజీస్ పరిశ్రమ ప్రతినిధులు హాజరై విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ప్రతిభ ఆసక్తి ఆధారంగా ఎంపిక నిర్వహించారు. 315 మంది విద్యార్థులు హాజరు కాగా, 57 మంది ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ లండ సుధాకర్‌రావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి కామేశ్వరరావు, కంపెనీల హెచ్‌ఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.కోటి విలువైన యూనిట్ మంజూరు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కోటబొమ్మాళి మండలం కురుడు గ్రామానికి చెందిన కర్రి కామేశ్వరి అనే మహిళకు నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా రూ.కోటి విలువైన మేకలు పెంపకం యూనిట్ మంజూరైంది. ఈ మేరకు శ్రీకాకుళం మన్యం, విజయనగరం జిల్లాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు సూర్యం పత్రాన్ని ఆమె భర్తకు సోమవారం అందించారు.

రాతికట్టు వంతెన పనులు పూర్తి

ఇచ్ఛాపురం రూరల్: స్థానిక బహుదా నదిపై కూలిన వంతెన స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా నిర్మించిన రాతికట్టు వంతెన పనులు సోమవారంతో పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రోడ్లు, భవనాల శాఖ డీఈఈ ఎస్.రామిరాయుడు తన సిబ్బందితో పనులు పరిశీలించారు. ప్రస్తుతానికి ద్విచక్ర వాహనాలతో పాటు చిన్నపాటి వాహనాల రాకపోకలకు అనుమతులు ఇచ్చామని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజుల కృషి మేరకు స్పందించి కలెక్టర్ రూ.40 లక్షలు, రూ.20 లక్షలను రెండు దశల్లో విడుదల చేశారని, ఆ నిధులతో పనులు శరవేగంగా పూర్తయ్యాయని తెలిపారు. ఆయన వెంట జేఈ మోహనరావు ఉన్నారు.



పూర్తయిన రాయి వంతెనను పరిశీలిస్తున్న డీఈఈ రామినాయుడు, మోహనరావులు

స్వాతంత్ర్య కీర్తి

నిత్యనూతన స్ఫూర్తి..



స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో విప్లవాగ్ని రేపిన గురుతులు నేటికీ సిక్కోలులో సజీవంగా ఉన్నాయి. నరనరాన స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన ఆనవాళ్లు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. మహాత్ముడు తిరుగాడిన ప్రదేశాలు, పుల్లెల శ్యామసుందరుడు చేసిన పోరాటాలు, స్వేచ్ఛ కోసం నాడు జరిగిన ఉద్యమాలు నేటికీ స్ఫూర్తిని అందిస్తున్నాయి. ఆ స్వాతంత్ర్య స్ఫూర్తిని అందుకుంటూ పంద్రాగస్టు వేడుక జరుపుకునేందుకు సిక్కోలు సర్వ సన్నద్ధమైంది. అందులో భాగంగానే ఊరూవాడా ర్యాలీలు, జాతీయ జెండా ఆకృతులు, వినూత్న కార్యక్రమాలు జోరుగా జరిగాయి.



శాంతినగర్ కాలనీలోని పార్కులో 105 అడుగుల ఎత్తులో త్రివర్ణపతాకం

● మువ్వన్నెల వెలుగు

ఆమదాలవలస: శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వేస్టేషన్‌లో రైల్వే అధికారులు మూడు రంగుల కాంతుల్లో త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటుచేశారు. ఇది ప్రయాణికులను ఆకట్టుకుంటోంది.



ఆమదాలవలస రైల్వేస్టేషన్ ఆవరణలో రంగుల కాంతిలో త్రివర్ణ పతాకం



● బంగారు పతాకం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ గాంధీనగర్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు రమేష్ ఆచారి సోమవారం అతి సూక్ష్మ బంగారు జాతీయ జెండాను తయారు చేశాడు. సుమారు నాలుగు గంటల సమయం కష్టపడి 0.50 మిల్లీ గ్రాముల బంగారం ఉపయోగించి అరసెంటీమీటరు ఎత్తులో ఉన్న జెండా రూపొందించాడు. బొటన వేలిపై పట్టే ఈ ఆకృతిని చూసి స్థానికులు ఆయనను అభినందించారు.



గోటిపై బంగారు త్రివర్ణపతాకం

● వీధుల గుండా.. జాతీయ జెండా

టెక్కలి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం టెక్కలిలో 360 అడుగుల జాతీయ జెండాను ఊరేగించారు. స్థానిక ఎస్‌వీఆర్‌కే, విశ్వజ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.



టెక్కలిలో 360 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



● ఐక్య భారతం

రణస్థలం: సర్వమత సమానత్వం భారతీయ సూత్రం. రణస్థలంలో ముగ్గురు స్నేహితులు అలాంటి ఐక్యతను చాటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హిందువు డి.రామకృష్ణ, ముస్లీం తాజ్‌హుద్దీన్, క్రిస్టియన్ శ్యాంబాబులు తమ మతాచారాల దుస్తుల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కృతం చేశారు.

● వేడుకకు సిద్ధం

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా అధికారులు సోమవారం పరిశీలించారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జేసీ ఎం.నవీన్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి, తహసీల్దార్ ఎస్.వెంకటరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా పథక సంచాలకులు డాక్టర్ డీవీ విద్యాసాగర్, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ ఏపీసీ డాక్టర్ ఆర్.జయప్రకాష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. ఆదివారం రాత్రి కురిసిన తేలికపాటి వర్షం పనులకు అంతరాయం, శకటాల పనులకు ఆటంకం కలిగించింది.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, జేసీ నవీన్, తదితరులు



77 ఆకారంలో కూర్చున్న అవలింగి జేబీటీ పాఠశాల విద్యార్థులు



స్వాతంత్ర్య దినోత్సవాల్లో భాగంగా ఏర్పాట్లు



● సైకత స్ఫూర్తి

ఆమదాలవలస రూరల్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గాజులకొల్లివలస గ్రామం సమీపంలోని సంగమేశ్వర ఆలయం వద్ద గేదెల హరికృష్ణ సైకత శిల్పాన్ని తీర్చిదిద్దారు. పార్లమెంట్ భవనాన్ని కూడా పొందుపరిచారు. ఈ శిల్పం ఆకట్టుకుంటోంది.

● మహాత్ముని చూసి.. మురిసిన దూసి


ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస మండలం దూసి గ్రామ పంచాయతీ పరిధిలో గల దూసి రైల్వే స్టేషన్‌కు ఓ ప్రత్యేకత ఉంది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో దూసి రైల్వేస్టేషన్‌కు మహాత్ముడు వచ్చాడు. అప్పట్లో ఉద్యమాలు రాత్రి సమయాల్లో చేపట్టేందుకు రహస్య సమావేశాలు జరిపేవారు. ఈ ఉద్యమం గురించి స్వాతంత్ర్య ఉద్యమకారులను సంఘటితం చేసేందుకు గాంధీజీ దేశంలో అన్ని ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించేవారు. అలాంటి సమావేశం దూసి రైల్వేస్టేషన్‌లో చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. అప్పట్లో బొగ్గుతో నడిచే రైలులో గాంధీజీ ప్రయాణం చేసి దూసి రైల్వే స్టేషన్‌లో కాసేపు నిలిచి ఉద్యమం గురించి ప్రజలను చైతన్యవంతులను చేశారు. గాంధీజీ రైల్వేస్టేషన్‌కు వస్తున్నారని గ్రామాల్లో తెలియడంతో చాలా మంది స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అయితే గాంధీజీ రైలు భోగీ నుంచే ప్రసంగించినట్లు గ్రామాల్లోని ప్రజలు చెబుతుంటారు. అలాగే ఆయన ఇక్కడ ఓ మర్రి మొక్క నాటినట్లు కూడా చెబుతుంటారు. అందుకే ఈ స్టేషన్‌కు గాంధీ రైల్వేస్టేషన్‌గా పేరుపెట్టాలని పలువురు కోరుతున్నారు.



గాంధీజీ అడుగుపెట్టిన దూసి రైల్వేస్టేషన్ (ఫైల్)

● ఆ స్మృతుల్లో..

ఇచ్ఛాపురం: స్వాతంత్ర్యోద్యమంలో ఇచ్ఛాపురం పాత్ర కూడా ఉంది. ఈ ప్రాంతానికి చెందిన పుల్లెల శ్యామ్‌సుందర్‌రావు మన తొలి స్వాతంత్ర్య వీరుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ఆయన నాలుగు మార్లు జైలు శిక్ష అనుభవించారు. 1940లో గృహ నిర్బంధంలో ఉంటూ అమరులయ్యారు. ఇచ్ఛాపురం పట్టణంలోని పంజావీధిలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆయన స్మృతి చిహ్నం ఉంది.



మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పుల్లెల శ్యామ్ సుందరరావు చిత్రపటం



పంజావీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్మృతిచిహ్నం

● మహాత్ముడి గుడి

శ్రీకాకుళం కల్చరల్: బాపూ నడిచిన బాటను అందరికీ పరిచయం చేయడానికి, ఆ మహాత్ముని పోరాట పటిమ అందరికీ వివరించడానికి శ్రీకాకుళంలో ఏకంగా గుడినే నిర్మించారు. శ్రీకాకుళం శాంతినగర్ కాలనీలో గాంధీ స్మారక నిధి బృందం పర్యవేక్షణలో గాంధీ గుడి, స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనం రూపుదిద్దుకుంది. 2021 జనవరి 30న గాంధీ గుడిని ప్రారంభించారు. అదే ప్రాంగణంలో స్వాతంత్ర్య పోరాటంలో త్యాగాలు చేసిన సమరయోధులతో పాటు ప్రపంచాన్ని ప్రభావితం చేసిన సంఘ సంస్కర్తల ప్రతి రూపాలను ప్రతిష్ఠించారు. ఆ ప్రాంతంలో అడుగుపెడితే ఒక వైపు గాంధీ గుడి, ధ్యాన ముద్రలో ఉన్న మహాత్ముడు దర్శనమిస్తాడు. ఇక్కడే జాతీయ జెండాను 105 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం విశేషం.



స్మృతి వనంలో ప్రతిష్ఠించిన గాంధీ గుడి


● భారత మాతకు జేజేలు

కవిటి: మండలంలోని సీహెచ్ కపాసుకుద్ధి మత్స్యకార గ్రామంలో భారత మాతను ఆరాధ్య దైవంగా కొలుస్తున్నారు. ఊరి ప్రారంభంలో ఆలయాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. స్వాతంత్ర్య పోరాట కాలం నుంచి ఇక్కడ భారతమాతను గ్రామస్తులు పూజిస్తున్నారు.



కపాసుకుద్ధిలో కొలువైన భారతమాత

త్వరలో 99 రెగ్యులర్ బోధకుల పోస్టులకు నోటిఫికేషన్



మాట్లాడుతున్న వీసీ నిమ్మ వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో త్వరలో 99 రెగ్యులర్ బోధకుల నియామకానికి నోటిఫికేషన్ రానుందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 30 మంది సబ్జెక్టు కాంట్రాక్టర్లకు వేతనాలు పెంచుతూ వీసీ నిర్ణయం తీసుకున్నారు. సబ్జెక్టుకు సంబంధించి గతంలో రూ. 20 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 45,000లకు పెంచారు. ప్రయోగాలకు రూ. 5 వేలు ఉండగా ఇప్పుడు రూ.15 వేలకు పెంచారు. ఈ నేపథ్యంలో సబ్జెక్ట్ కాంట్రాక్టు అధ్యాపకులు సోమవారం కృతజ్ఞత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వర్సిటీకి ప్రభుత్వం 117 పోస్టులు మంజూరు చేసిందని అన్నారు. త్వరలో 63 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 21 అసోసియేట్ ప్రొఫెసర్లు, 15 ప్రొఫెసర్ పోస్టుల నియామకం చేపట్టనున్నట్లు వివరించారు. కాంట్రాక్టు అధ్యాపకులకు ఇంటర్వ్యూలో ఇస్తున్న వెయిటేజీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

నేడు సిక్కోలు పుట్టిన రోజు

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా వాసులకు నేడు రెండు పండగలున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు జిల్లా ఆవిర్భావ దినోత్సవం కూడా నేడే కావడం విశేషం. సిక్కోలు పుట్టుపూర్వోత్తరాల్లోకి వెళితే.. కుతుబ్‌షాహీల పాలనలో 1687లో ఫౌజ్‌దారీ కేంద్రంగా చికాకోల్ ఏర్పాటైంది. దీని పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలు, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు ఉండేవి. ఆ తర్వాత 1759 జూలై 27న 'వైజాగ్‌పట్నం' పేరుతో ఇంగ్లిష్ వారు జిల్లాగా ప్రకటించి, విశాఖపట్టణం కేంద్రంగా చేసుకున్నారు. ఈ జిల్లాలో ప్రస్తుత ఉత్తరాంధ్ర జిల్లాలతోపాటుగా ఒడిశాలోని గంజాం దక్షిణ భాగాన్ని కూడా చేర్చారు. 1801 నుంచి కలెక్టర్ల పాలన ప్రారంభమైంది. 1936లో ఉమ్మడి మద్రాసు-ఒడిశా రాష్ట్రాలను విభజించారు. ఆ తర్వాత 1950 ఆగస్టు 15న శ్రీకాకుళం జిల్లా ఏర్పడింది. రాజుల పాలన నుంచి ఈస్టిండియా కంపెనీ, బ్రిటిష్ పాలనను చూసింది. ప్రస్తుతం ప్రజాస్వామ్య వెలుగులతో 73 ఏళ్లు పూర్తి చేసుకుంది. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1948 నాటికే జిల్లా ఏర్పాటుకు ఈ ప్రాంత వాసులు కృషి చేశారు. చివరకు 1950 ఆగస్టు 15కు జిల్లా ఏర్పాటైంది. అప్పటి జిల్లా కలెక్టర్‌గా 'మిస్టర్ వైట్' ఉండగా ఏర్పడిన వెంటనే కలెక్టర్‌గా జనాబ్ షేక్ అహ్మద్ తొలి కలెక్టర్‌గా నియమితులయ్యారు.

అందవరం వద్ద కూలిన వంతెన



జలుమూరు: మండలంలోని శివారు పంచాయతీ అందవరం వద్ద పోలాకి ఓపెన్ హెడ్‌కు అనుబంధంగా ఉన్న వంశధార కాలువపై వంతెన సోమవారం రాత్రి కూలిపోయింది. దీంతో సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ వంతెనను యాభై ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పటి నుంచి ఈ వంతెనపై ఉప్పరపేట, అందవరం, గంగన్నపేట, గొల్లపేట, రామకృష్ణాపురం, పర్లాం, యాతపేట, మాకివలస, లింగంన్నాయుడుపేట, తిమడాం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన ఇటీవలే శిథిలావస్థకు చేరింది. దీనికి తోడు అధిక బరువు కలిగిన వాహనాలు వంతెనపై నుంచి వెళ్తుండడమే కూలిపోవడానికి కారణాలని స్థానికులు చెబుతున్నారు. వంతెన కూలిన వెంటనే రామకృష్ణాపురం, అందవరం గ్రామాలకు యువత వెంటనే అప్రమత్తమై అయి అటు రాకపోకలు జరగకుండా కర్రలు కట్టి నియంత్రించారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

- 269 మంది ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు
- పతాకావిష్కరణ చేయనున్న ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించేందుకు అన్నీ సిద్ధం చేశారు. ఈ వేడుకల్లో త్రివర్ణ జాతీయ పతాకాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ ఆవిష్కరిస్తారు. జిల్లా సంక్షేమం, అభివృద్ధి పథకాలపై మంత్రి ప్రసంగించనున్నారు. ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు పురస్కారాలు అందజేయనున్నారు. మొత్తం 269 మందికి పురస్కారాలు అందజేయనుండగా, వీరిలో 260 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 9 మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

జిల్లా అధికారులు
నక్క గణపతి, హౌసింగ్ పీడీ, ఆర్.వెంకటరమణ , జెడ్పీ సీఈఓ, వి.రవికుమార్, డీపీఓ.

కలెక్టరేట్
ఎస్.చక్రవర్తి, డిప్యూటీ తహసీల్దారు సి సెక్షన్ కలెక్టరేట్, ఎస్.ఢిల్లీశ్వరరావు, డీటీ ఎ సెక్షన్, కలెక్టరేట్, టీవీ భాస్కరరావు సూపర్‌వైజర్, స్పందన గ్రీవెన్సు, కె.అమరనాథ్, డీటీ, కలెక్టరేట్, డి.రమేష్, అటెండర్ కలెక్టరేట్.

టెక్కలి సబ్ కలెక్టర్ ఆఫీస్
జె.చలమయ్య, తహసీల్దారు సంతబొమ్మాళి, బి.రాజమోహన్ రావు, డీఏఓ, టెక్కలి, బి.వెంకటరమణ, డీటీ, హిరమండలం, పి.గణేష్, డీటీ, సారవకోట, పి.శ్రీనివాస్, డీటీ, కోటబొమ్మాళి, బి.భవాని, ఓఎస్, టెక్కలి.

ఆర్‌డీఓ ఆఫీస్ శ్రీకాకుళం
బి సత్యం, తహసీల్దారు జలుమూరు, డి.రాజేందర్, సీనియర్ అసిస్టెంట్, ఆర్డీవో కార్యాలయం, ఎస్.శంకరరావు, డీటీ, శ్రీకాకుళం తహసీల్దారు కార్యాలయం, ఎస్.ప్రకాశరావు, డ్రైవర్ ఆర్‌డీఓ, ఎల్.జానకీ రావు, ఓఎస్, ఆర్డీవో కార్యాలయం, బీవీఆర్ విశ్వేశ్వరరావు, వీఆర్‌ఓ, చాపురం, ఎంవీవీఎస్ఎస్ఎన్ఎస్ గుప్త, ఈ–డివిజినల్ మేనేజర్.

ఆర్డీఓ కార్యాలయం, పలాస
డి.లక్ష్మీనారాయణ, డీటీ కెఆర్‌ఆర్‌సి, పాలకొండ, బి.అపర్ణ, ఎంఆర్‌ఐ, కంచిలి, వి.సునంద, ఎస్ఎ, ఆర్డీవో ఆఫీస్, పలాస, పి.యుగందర్, వీఆర్ఓ, కణితూరు, డి.జగదీష్, వీఆర్‌ఏ, డిజి పుట్టుగ.

భూ సేకరణ విభాగం బీఆర్‌ఆర్ వంశధార యూనిట్–4
పీఎస్.రామకృష్ణరావు, జూనియర్ అసిస్టెంట్

ల్యాండ్ రికార్డ్స్, అండ్ సర్వే
ఎం.శ్రీరాంమూర్తి, ఎంఎస్ పొలాకీ, పి.యర్రంనాయుడు, వీఎస్, శ్రీకాకుళం, సీహెచ్ నవీన్, వీఎస్, టెక్కలి, ఎన్.తిరుమలరావు, వీఎస్, తలతంపర, జి.హేమంతరావు, వీఎస్ చీడివలస,

జిల్లా సప్లై ఆఫీస్
కె.రాము, సిఎస్ డీటీ, కోటబొమ్మాళి, ఆర్.శ్రీనివాసరావు, ఎస్ఎ, డీఎస్ఓ కార్యాలయం, ఆర్.సూర్యనారాయణ, ఎండీయూ ఆపరేటర్.

సివిల్ సప్లై కార్పొరేషన్
ఎం.ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ గ్రేడ్–2, ఎం.మురళీధర్ రావు, డీటీ, ఎంఎల్ఎస్ పాయింట్, మెళియాపుట్టి, ఎన్.నర్సింగరావు, డీఏఓ.

పోలీసు విభాగం, ఎస్పీ కార్యాలయం
ఎల్.సన్యాసిరావు, ఇన్‌స్పెక్టర్, శ్రీకాకుళం రూరల్, కె.లక్ష్మి, ఎస్ఐ, శ్రీకాకుళం 2 టౌన్, పీఎస్ రాధాకృష్ణ, పీసీ 310, యు.నరేష్‌కుమార్, పీసీ 163, ఎల్.విశ్వనాథం, పీసీ–168, ఎం.మన్మధరావు, పీసీ 410, ఎస్.బాలరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్, డి.కిరణ్ కుమార్, పీసీ 2139, ఎం.అప్పారావు, హెచ్‌సీ 1114, డి.తేజేశ్వరరావు, హెచ్‌సీ 1305, ఎం.చిన్నారావు, ఏఆర్ఎస్ఐ, కె.మృత్యుంజయరావు, ఏఆర్‌హెచ్‌సీ, ఎస్ వెంకటరావు, ఎఆర్‌పీసీ–573, కె.భాస్కరరావు, పీసీ, సీసీఎస్, ఎస్.భాస్కరరావు, హెచ్‌సి 87, ఎం.వాసునాయుడు, పీసీ, వీయూ మహేశ్వరరావు, హెచ్‌జీ 87, జి.రాజు, హెచ్‌జీ, 226, షేక్‌అబ్దుల్‌ఖాన్, హెచ్‌జీ 551, బి.దిలీప్ కుమార్, ఎస్ఎ, పీఐ, బి.గన్నయ్య, క్లాస్–4, కె.వైజయంతి, శ్రీకాకుళం, ఐ.జ్యోతి, టెక్కలి, ఎం.శ్యామల, కాశీబుగ్గ.

డీఎస్పీ ఏసీబీ, శ్రీకాకుళం
కె భాస్కరరావు, ఇన్‌స్పెక్టర్

విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్
ఎన్.ఉపేంద్ర రావు, సీనియర్ అసిస్టెంట్, ఎం.రవికుమార్, డీఏఓ.

స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో
ఎస్‌జిఎల్ ధస్తగిరి, ఎన్‌పోర్సుమెంటు ఇన్‌స్పెక్టర్, వి.వేణుగోపాల్, ఎన్‌ఫోర్స్‌మెంటు ఇన్‌స్పెక్టర్, కె.రామారావు, పీసీ.

జైళ్ల శాఖ
వి.కామరాజు, హెచ్‌డబ్ల్యూ, వి.కిరణ్ కుమార్, రికార్డు అసిస్టెంట్.

ఫైర్ సర్వీసెస్
బి.శృంగారనాయుడు, లీడ్ ఫైర్‌మెన్, ఎస్.మోహనరావు, లీడ్ ఫైర్‌మెన్, ఆర్.ఉమామహేశ్వరరావు, డ్రైవర్.

అటవీ శాఖ
ఎ.మురళీక్రిష్ణం నాయుడు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, కె.లక్ష్మీనారాయణ, ఫారెస్టు బీట్ ఆఫీసర్.

రవాణా శాఖ
ఆర్.అనిల్, ఎంవీఐ, టీడీపీ రెడ్డి, ఎంవీఐ, వి.వెంకట్రావు, ఎంవీఐ, బీవీ రమణ, ఎస్ఎ, ఎస్.చిన్నమ్మడు, జూనియర్ అసిస్టెంట్.

సీపీఓ కార్యాలయం
బి.సుధాకర్‌రావు, ఏఎస్ఓ, బి.పూర్ణచంద్రరావు, సీనియర్ అసిస్టెంట్, కె.మురళీకృష్ణ, ఎస్ఓ, జి.ధనుంజయరావు, డీఏఓ.

డీఆర్‌డీఏ
బీవీవీఎస్ దొర, ఏఓ, కె.మోహనరావు, డీపీఎం, వి.సుజాత, ఏపీఎం, ఎస్.అనిత, సీసీ బూర్జ, ఆర్.హేమసుందర్, ఏఏ, పి ప్రసాద్, డ్రైవర్.

డ్వామా
డి.సుజాత, సీఓ,ఎఫ్ఎం సెక్షన్, బి.శ్యామలరావు, ఎఫ్ఏ, టి.రవి, ఏపీఓ, ఏవీ వెంకటప్పలరాజు, ఈసీ, టి.నేతాజీ టీఏ, బి.మన్మధరావు, టీఏ, ఎన్ బాలరాజు, సీఏ, జి.చిన్నారావు, ఎఫ్ఏ.

మహిళా శిశు సంక్షేమ శాఖ
సీహెచ్ సురేష్, ఎస్ఏ, ఎస్ గీత, సీడీపీఓ, పి.మీనమ్మ, ఏసీడీపీఓ, జి.శరణ్య, సూపర్‌వైజర్, ఎస్.ఉపేంద్ర, ఐటి స్టాఫ్, కె.సరోజిని, సూపరింటెండెంట్.

ట్రైబల్ వెల్ఫేర్
ఆర్.కృష్ణవేణి, ఏటీడబ్ల్యూఓ, డి.సునీత, హెచ్‌డబ్ల్యూఓ, ఎస్.రమాదేవి, టైపిస్టు.

ఎస్సీ కార్పొరేషన్
సీహెచ్ దేవి, టైపిస్టు, బి.నరసింహప్పుడు, ఓఎస్.

సాంఘిక సంక్షేమ శాఖ
ఎం.సుజాత, ఏఎస్‌డబ్ల్యూఓ, కె.మల్లేశ్వరరావు, హెచ్‌డబ్ల్యూఓ, పి.బహదూర్, ఓఎస్.

బీసీ కార్పొరేషన్
వై.రమణాచారి, రికార్డు అసిస్టెంట్, ఎస్.రాంబాబు, ఓఎస్.

దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల శాఖ
ఎన్‌వీ వర్మ, సీఆర్‌ఎంఓ, కె.రామారావు, టైపిస్టు,

మత్స్యశాఖ
టి.సంతోష్ కుమార్, ఏడీ, సీహెచ్ హేమసుందర్, వీఎఫ్ఏ.

గృహ నిర్మాణ సంస్థ
కె.అప్పారావు, డిప్యూటీ ఇంజినీర్, బి.గోపాలకృష్ణ, ఏఈ, ఎ.శ్రీనివాసులు, ఎస్టాబ్లిస్‌మెంటు

మెప్మా
ఎన్‌జే రామారావు, సిఎంఎం, ఎల్ఎల్ వినోద్, సీఓ, ఆర్.సీతాలక్ష్మి, డీఈఓ

శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్
టి.నారాయణరావు, పిహెచ్‌డబ్ల్యూ, ఎం.లలిత, పీహెచ్‌డబ్ల్యూఓ, ఎం శ్రీనివాసరావు, జేఏ, ఎం.చంద్రశేఖర్ రావు, వాటర్ సప్‌లై ఫిట్టర్.

శ్రీకాకుళం కార్పొరేషన్ సచివాలయాలు
ఎ.సంజీవరావు, వార్డు అడ్మినిస్ట్రేషన్, వై.అనిల్, వార్డు అడ్మినిస్ట్రేషన్, జి.వెంకటేష్, వార్డు ప్లానింగ్, ఎస్.శ్రీనివాసరావు, వార్డు అడ్మిన్.

జిల్లా పరిషత్
కె.రామేశ్వరరావు, ఏఓ, వి.జగదీశ్వరరావు, ఎస్ఏ, ఎం.వాసంత్, ఓఎస్, సీహెచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ, పీవీవీ మోహనరావు, జేఏ, కె.లక్ష్మణరావు, జెఏ, పి.కృష్ణారావు, ఓఎస్, హెచ్‌వి రమణమూర్తి, ఏఓ.

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ
పి.ధర్మారావు, డిఈఈ, కేసీహెచ్ మహంతి, ఎఈ, కె.సత్యం, ఏఈఈ.

పబ్లిక్ వర్క్సు ఇంజినీరింగ్ విభాగం
పీటీ రాజు, ఏఈఈ, వి.యోగేశ్వరరావు, ఏఈఈ, డి.విక్రం, ఏఈఈ.

స్కూల్ ఎడ్యుకేషన్
బీవీ నరసింగరావు, సూపరింటెండెంట్, బి.తేజేశ్ కుమార్, ఏపీఓ

సమగ్ర శిక్ష శాఖ
ఎస్.క్రిష్ణవేణి (కెజిబివి, హిరమండలం), ఎ.వాసవికుమారి, ఎ.భార్గవి (డీపీఓ ఏపీఎస్ఎస్, శ్రీకాకుళం)

డిస్ట్రిట్ కో–ఆర్డినేటర్ (ఏపిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐ సొసైటీ)
డి.రామారావు, లైబ్రేరియన్, జి.దుర్గారావు, ఆర్ట్‌టీచర్, పేడాడ హృదయనాథ్, జూనియర్ అసిస్టెంట్, డైట్, వమరవెల్లి

కృషి విజ్ఞాన కేంద్రం
డాక్టర్ వి.హరికుమార్, డాక్టర్ బి.మౌనిఖ, సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్

బీసీ సంక్షేమ శాఖ
ఎల్.అప్పారావు, ఏబీసీడబ్ల్యూఓ, పి.శ్యామలరావు, వార్డెన్, పి.చుక్కారావు, వార్డెన్

వ్యవసాయ శాఖ
కె.సునీత, ఎంఏఓ, టి.లక్ష్మణ, వీఏఏ, ఎస్.ఢిల్లీశ్వరమ్మ, వీఏఏ, జి.పాండురంగారెడ్డి, సూపరింటెండెంట్

హార్టీకల్చర్
సీహెచ్.శంకర్‌ధర్, హార్టీకల్చర్ ఆఫీసర్, ఎన్.సూర్యకుమారి, సూపరింటెండెంట్, ఎల్.మహేష్, విహెచ్ఏ

మార్కెటింగ్ శాఖ
కె.అలేఖ, సూపర్‌వైజర్, బి.కృష్ణారావు, సెక్యూరిటీ గార్డు,

పశుసంవర్ధకశాఖ
డాక్టర్ బి.చంద్రశేఖర్, విఏఎస్, డాక్టర్.కె అప్పలస్వామి, ఏడీ, ఆర్.సింహాచలం, జేవీఓ, డాక్టర్ పొట్నూరు సూర్యారావు, ఈడీ.

ఆర్‌డబ్ల్యూఎస్
ఎస్.భాస్కర్, ఏఈఈ, డి.ఆశాలత, డీఈఈ, జి.ప్రసన్నకుమార్, ఏఈఈ, జి.మధుసూదనరావు, డీఈఈ

బీఆర్‌ఆర్ వంశధార ప్రాజెక్టు
జి.రామచంద్రరావు, ఈఈ, బి.శ్రీహరి, డీఈ

ఇరిగేషన్ సర్కిల్
జి.వి రమణ, డీఈఈ, పి.రమశివాజీ, ఏఈ

ఏపీఎంఐపీ
బలిజిరెడ్డి హరిప్రసాద్, ఎంఐఈ, బొర్ర శరణ్య, ఎంఐఏఓ

ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ
జి.సునీల్‌కుమార్, డీఆర్‌పీ

డిస్ట్రిట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్
ఎస్.వి గోపాలరావు, సీనియర్‌ఆడిటర్, బి.ప్రశాంత్‌కుమార్, జూనియర్ ఆడిటర్

ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్
సిహెచ్.సమతారాణి, ఎస్టీఓ, ఎస్.శాంతారావు, సీనియర్ అకౌంటెంట్, కె.వరప్రసాద్, జూనియర్ అకౌటెంట్, పి.సుబ్రహ్మణ్యం, ఆఫీస్ సబార్డినేట్

ఫైనాన్స్ వర్క్సు అకౌంట్స్ శాఖ
సీహెచ్ త్రినాథరావు, ఎస్ఏ, ఎం.మధుసూధనరావు, డీఏఓ

ఏపీఈపీడీసీఎల్
ఎన్.గురవయ్య, జేఈ, కె.వి.వి నేతాజీ, లైన్‌మెన్, ఎల్.వపనమూర్తి, జేఈ, ఎమ్.రామస్వామి, లైన్‌మెన్

లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్
ద్వారపురెడ్డి రాజశేఖర్, బీఎమ్, బూర్లె అనంతనారాయణమూర్తి, చీఫ్‌మేనేజర్, ఎస్.వి.ఎస్ జగదీష్, జీఎమ్.

ఏపీఈడబ్ల్యూడీసీ
బి.రవికుమార్, డీపీఓ, జి.హేమసుందరరావు, డీపీఓ

ఏపిఎస్ఎస్‌డిసి
ఎన్.శేషగిరిరావు, ఎస్‌హెచ్‌సీఓ, బి.ఎస్.ఎస్ వెంకటేష్, ఎస్‌హెచ్‌సివొ, ఆర్.సోమేశ్వరరావు, ఎస్‌హెచ్‌సిఓ

ఏపీఎస్ఆర్టీసీ
బి.రవికుమార్, డీఈఈ, కె.శాంతమ్మ, కండక్టర్, జి.నరసింహులు, డ్రైవర్

పరిశ్రమల శాఖ
ఆర్.వి రమణారావు, ఏడీ, బి.హరరమణబ్రహ్మ, ఐపీఓ

గనుల శాఖ
డి.పాణిభూషణరెడ్డి, జియాలజీఆఫీసర్, పి.వెంకటేశ్వరరావు, ఆర్ఐ.

కార్మిక శాఖ
ఆర్.వి శ్రీనివాసరావు, ఏఎల్ఓ, పి.లక్ష్మీనారాయణ, జూనియర్‌అసిస్టెంట్

దేవయదాయ శాఖ
కె.వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్, జి.శ్రీనివాసరావు, ఓఎస్‌జిటి

పర్యాటక శాఖ
దొంపాక రమేష్, రిసెప్షనిస్టు, మీసాల కార్తీక్, కంప్యూటర్ ఆపరేటర్

సైనిక్ వెల్ఫేర్
దుంపల శాంతమ్మ, ఓఎస్

నెహ్రూయువకేంద్రం
కలింగపట్నం రాము, కార్యదర్శి, చందన రవీంద్ర, నేషనల్ యువత వలంటీర్

క్రీడల శాఖ
లంక రామరాజు, వాచ్‌అండ్‌వార్డు

డీపీఓ కార్యాలయం
జె.ఆనందరావు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, షేక్ఏ ఫాతిమా, పంచాయితీ సెక్రటరీ–4, కొమ్ము కిషోర్‌కుమార్, డిజిటల్ అసిస్టెంట్, డి.వి కార్తీక్, జూనియర్ అసిస్టెంట్, జి.సురేష్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్, బి.నరేష్, పంచాయతీ సెక్రటరీ–4, బెస్ట్ సచివాలయం, సోంపేట–1, లఖిందిడ్డి, కోటబొమ్మాళి మండలం.

డిస్ట్రిట్ బ్లైండ్‌నెస్ కంట్రోల్ సొసైటీ
ఐ.జానకీరామయ్య, పిఎమ్ఓఓ

డ్రగ్‌కంట్రోల్ శాఖ
ఎ.కళ్యాణచక్రవర్తి, జూనియర్ అసిస్టెంట్, చెట్టు ధర్మరాజు, ఆఫీస్‌సబార్డినేట్

రిమ్స్ హాస్పటల్
ఎమ్.ప్రసన్నకుమార్‌భట్లు, మెడికల్‌ఆఫీసర్, సీహెచ్ పద్మావతి, నర్సింగ్ సూపరింటెండెంట్

రిమ్స్ మెడికల్ కాలేజ్
ఎస్.సోమశేఖరరావు, అసిస్టెంట్‌ప్రొఫెసర్, ఆర్.వనజాక్షి, జూనియర్ అసిస్టెంట్, కె.నళినికుమారి, అటెండర్

గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్
హెచ్.సాయిరాం, సీనియర్‌అసిస్టెంట్

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ
కంచరాన తాడు, ఆరోగ్యమిత్ర, బూరగాన రవి, ఆరోగ్యమిత్ర

ఏఈఎంఎస్ 108
తిర్లంగి ఉమామహేశ్వరరావు, ఎమర్జెన్సీమెడికల్ టెక్నీషియన్లు, చీపురు తవిటిబాబు, పిఐఎల్‌ఓటీ, లకినాన నవీన్‌కుమార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్

ఏఈఎంఎస్ 104, 102 సర్వీసెస్
గొల్లపల్లి శివాజీ, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్, పాలెపు వాసుదేవరావు, డ్రైవర్, బొనెల చిరంజీవి, కెప్టెన్

జిల్లా ఆరోగ్యశాఖ
ఎస్.మల్లేశ్వరమ్మ, మెడికల్ ఆఫీసర్, బి.కృష్ణవేణి, ఎంపీహెచ్ఏ, స్వర్ణలత పట్నాయక్, ఏఎస్‌హెచ్ఏ, టి.రఘునాథ రావు, ఫార్మాసిస్ట్, పి.కవిత, ల్యాబ్ టెక్నీషియన్

డిస్ట్రిట్ కో–ఆర్డినేటర్ హాస్పటల్ సర్వీసెస్
డాక్టర్ ఏ.మేఘన, సిఎఎస్‌జిఎమ్ మెడికల్ ఆఫీసర్, కేవీవీ కృష్ణమూర్తి, రేడియోగ్రాఫర్

కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్
సిహెచ్. కొండమ్మ, అసిస్టెంట్ కమిషనర్, యు.కేశవరావు, సబ్‌అసిస్టెంట్ కమిషనర్, పి.వి పద్మావతి, సబ్‌అసిస్టెంట్ కమిషనర్

రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌శాఖ
కె.రవికుమార్, సబ్‌రిజిస్ట్రార్, టెక్కలి, బి.వి.ఎస్, ఆర్ అనీల్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ
బి.సత్యనారాయణ, హెచ్‌సీ, పి.హరిచంద్రరావు, కానిస్టేబుల్

కో–ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్
వి.శంకరరావు, జూనియర్ ఇన్‌స్పెక్టర్

ఎన్‌జీఓలు
సంప్రదాయకూచిపూడి గురుకులం: కె.బలరాం,

ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ
మగటపల్లి వెంకటరమణమూర్తి, ప్రెసిడెంట్, డాక్టర్ కనుగుల దుర్గాధీరజ్, చారిటబుల్‌ట్రస్ట్, సీవీ నాగజ్యోతి, ప్రెసిడెంట్, ఇంజరాపు మోహనరావు, పిఎమ్‌పి

లయన్స్‌క్లబ్
ఎ: పొన్నాడ రవికుమార్, ప్రెసిడెంట్, కరణం శోభారాణి, ప్రెసిడెంట్

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్
ఎస్.శ్రీనివాసరావు, హెల్త్ అండ్ న్యూట్రిషియన్

శివశ్రీనృత్యకళానికేతన్
పూజారి బాలచంద్ర, ఆర్టిస్ట్

కవాతును వాహనంపై నుంచి తిలకిస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక



స్వాతంత్ర్య వేడుకకు సన్నద్ధం



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ జీఆర్ రాధిక

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా పోలీసు యంత్రాంగం ఆర్మ్స్ కళాశాలలో మంగళవారం జరగబోయే 77వ స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమవుతోంది. ఎస్పీ జీఆర్ రాధిక సోమవారం పోలీసుల కవాతు (పరేడ్) రిహార్సల్స్, భద్రత, బందోబస్తు ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ డి.ప్రసాద్ పరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. ముందుగా సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెలకువలు సూచించారు. కార్యక్రమంలో జె.తిప్పేస్వామి, డీఎస్పీ డి.ప్రసాద్, ఆర్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




'సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటాం'

కాశీబుగ్గ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని సెర్ప్ అధికారులు, సిబ్బంది అన్నారు. పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగుల జీతాలను పెంచుతూ జీఓ నంబరు 64 విడుదల చేయడంతో మందస, పలాస, వజ్రపుకొత్తూరులలో పని చేస్తున్న ఉద్యోగులు సోమవారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పలాస–కాశీబుగ్గ చైర్మన్ బల్ల గిరిబాబులను కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరంతో మంత్రి అప్పలరాజుతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మంత్రి సీదిరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తోందని రానున్న ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటూ ఉద్యోగులకు న్యాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సెర్ప్ ఏరియా కోఆర్డినేటర్ శిస్టు శ్రీరాములు, ఏపీఎంలు గొడబ ప్రసాదరావు, బి.మల్లేశ్వరరావు, కె.జాంబవతి, సీసీలు కిషోర్, నాగమ్మ, ధనలక్ష్మి, మంగమ్మ, ముఖలింగం, రాము, రేణుక, వెంకటరావు, ఉష, తేజ, గణపతి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అప్పలరాజుతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఉద్యోగులు



కేఆర్ స్టేడియంలో బాక్సింగ్ రింగ్ ప్రారంభం

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో నాగార్జునా అగ్రికెమ్ లిమిటెడ్ (ఎన్‌ఏసీఎల్) కంపెనీ సమకూర్చిన బాక్సింగ్ రింగ్‌ను సోమవారం కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ప్రారంభించారు. అనంతరం బాక్సింగ్ రింగ్‌లో జరిగిన పోటీలను మొదలుపెట్టారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు. బాక్సింగ్ రింగ్‌ను అందించేందుకు నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఏసీఎల్ వైస్ ప్రెసిడెంట్ కె.శేషగిరిరావు, డీజీఎం పీఎస్‌వీఎస్ఎన్ వర్మ, డీఎస్ఏ సీఈవో బీవీ ప్రసాదరావు, డీఎస్ఏ చీఫ్ కోచ్ డాక్టర్ కె.శ్రీధర్‌రావు, బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలగ అనంత లక్ష్మణ్‌దేవ్(అను), నెహ్రూ యువ కేంద్ర జిల్లా సమన్వయ కర్త కె.వెంకట్ ఉజ్వల్, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, మెప్మా పథక సంచాలకులు ఎం.కిరణ్‌కుమార్, బాక్సింగ్ కోచ్ ఎం.ఉమామహేశ్వరరావు, జి.రాజీవ్, బాక్సింగ్ సంఘ ప్రతినిధులు, డీఎస్ఏ సిబ్బంది, కోచ్‌లు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలోని వివిధ కోర్టుల్లో సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులతో సోమవారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయాలని తెలిపారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు శ్రీకాకుళం జిల్లాలోని డీఎస్పీలు సీఐలు పెద్ద సంఖ్యలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

బైక్, ఆటో ఢీకొని యువతి మృతి

సీతంపేట/బూర్జ: సీతంపేట ఏజెన్సీలోని గొయిది గ్రామ సమీపంలో సోమవారం ఓ బైక్, ఆటో ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం గుత్తవల్లికి చెందిన పైడి వసంతకుమారి (17) మృతిచెందింది. ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. గుత్తవల్లి పక్క గ్రామానికి చెందిన యువకుడు కూన వెంకటేష్, వసంతకుమారి బైక్‌పై సీతంపేట వచ్చారు. తిరుగుప్రయాణంలో ద్విచక్రవాహనంపై ఇద్దరూ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో యువతి అపస్మారక స్థితికి చేరుకుంది. ఇద్దరినీ 108లో పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే యువతి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యువకుడు వెంకటేష్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఒక్కగానొక్క కుమార్తె మృతిచెందడంతో తల్లిదండ్రులు ఉమ, సత్యనారాయణ గుండెలవిసేలా రోదిస్తున్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎ.నీలకంఠరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు.



యువతి మృతదేహం

వాహనం ఢీకొని యువకుడికి గాయాలు

సంతబొమ్మాళి: మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు చెందిన ట్రిప్పర్ ఢీ కొనడంతో ఓ యువకుడు గాయపడ్డాడు. నౌపడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలం హెచ్ ఎన్ పేట పంచాయతీ సీతారాంపురానికి చెందిన లక్ష్మీనారాయణ పోర్టులో పనిచేసేందుకు ద్విచక్ర వాహనంపై సోమవారం వెళ్తున్నాడు. ఈ క్రమంలో మూలపేట శివాలయం వద్దకు వచ్చే సరికి అతి వేగంగా వెళ్తున్న ట్రిప్పర్ ఢీ కొనడంతో లక్ష్మీనారాయణ ఎడమ కాలు విరిగిపోయింది. తీవ్రగాయాలతో ఉన్న ఆయనను స్థానికులు టెక్కలి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు నౌపడ పోలీసులు తెలిపారు. మరో వైపు తీవ్రంగా గాయపడిన వ్యక్తికి న్యాయం చేయాలని మూలపేట పోర్టు సమీపంలో బాధిత కుటుంబసభ్యులు నిరసన తెలియజేశారు.



తీవ్రంగా గాయపడిన లక్ష్మీనారాయణ



బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	60,380–00
బంగారం(22సి. 10గ్రా.)	55,350–00
వెండి (కిలో)	80,000–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 475.00
విజయనగరం	రూ. 479.00
శ్రీకాకుళం	రూ. 479.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹120	₹210	₹ 220